## వ్యవసాయ శాఖ అధికారులు రైతలకు అందుబాటులో ఉండాలిః కలెక్టర్

**సూర్యాపేట సెప్టెంబర్ 10 మనం ప్రతినిధిః** వారం రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు ఉదయం 08ః 30 నుండి సాయంత్రం 07ః30 గం. ల వరకు రైతులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో వ్యవసాయ అధికారులతో యూరియా, ఎరువుల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... రైతులు ఆధైర్యపడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఏఈఓలు, ఏఓలు రైతులకు అందుబాటులో ఉండి, ఎరువులు, యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చోరువతో జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నాయని, అధనంగా మరోక వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా కూడా జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. మొత్తం 2వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని పేర్కోన్నారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం యూరియా బఫర్ స్టాక్ మార్క్ఫెడ్ వద్ద 2800 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన తాళ్ల చెరువు, ఊరుగడ్డ, నెమ్మికల్, వర్ధమానుకోట, నడిగుడెం, హుజూర్‌నగర్ ఏఓ, ఏఈఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయవల్సిందిగా డీఓఏ రామారావు నాయక్‌కు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అవసర మేరకు మాత్రమే యూరియా, ఎరువులు వాడాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎం మార్క్ఫెడ్ జ్యోతి, ఏడీఏలు జగ్గు నాయక్, వాసు, స్వర్ణ, సునీత, అధికారులు తదితరులు పాల్గోన్నారు.




# మనం

# నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 11 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8


# సబ్బండ జాతుల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మః మంత్రి

**సూర్యాపేట సెప్టెంబర్ 10 మనం ప్రతినిధిః** సబ్బండ జాతుల ఆత్మగౌరవ బావుటా ఎగరేసిన వీరనారీ చాకలి ఐలమ్మ అని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్థంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వెట్టి చాకిరి వ్యతిరేకంగా, బానిస సంకెళ్ల విముక్తికోసం పోరాడిన తెలంగాణ సాయధ పోరాట యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. సమైఖ్య రాష్ట్రంలో విస్మరణకు గురైన ఐలమ్మను స్వరాష్ట్రం సాధించుకున్నాక సిఎంకెసిఆర్ అధికారికంగా జయంతి, వర్థంతిని నిర్వహిస్తు ఐలమ్మకు గౌరవం కల్పిస్తున్నారని పేర్కోన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతో అంతట మోడరన్ దోబి ఘాట్లను రజకుల సౌకర్యార్థం నిర్మించామని అన్నారు. అలాగే ఎంబిసి కార్పోరేషన్ ద్వారా రజకులకు పెద్ద ఎత్తున రుణాలు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు సంజీవనాయక్, పుట్టకిషోర్, జహీర్, వైవి తదితరులు పాల్గోన్నారు.

తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద వీరనారీ చాకలి ఐలమ్మ వర్థంతి సందర్భంగా రజక సంఘం, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు రమేష్‌గౌడ్, గుండాగాని రాములు, సంతోష్, జలేందర్, నారాయణ, వెంకనారాయణ, భాస్కర్ రవికుమార్, పరమేష్, వెంకటేశ్, రాములు, నరేష్, అంజయ్య, సాయికిరణ్, నర్సయ్య, సాయి, తదితరులు పాల్గోన్నారు.

**మట్టి విగ్రహాలనే పూజిద్దాం: మంత్రి**

ఈ నెల 18 నుండి నిర్వహించబోయే వినాయక చవితి వేడుకలలో భాగంగా మట్టి విగ్రహాలనే పూజిద్దామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లుపై ఆదివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసులు, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పర్యావరణ హిత గణేష్ విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మండపాల్లో, ఇండ్లల్లోనూ పర్యావరణహిత వినాయక ప్రతిమలను ప్రతిష్టించి, పూజించాలని కోరారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడటంతోపాటు



మట్టి గణపతులను నిమజ్జనం చేయడం ద్వారా కలుషితమయ్యే నీటిని నివారించవచ్చని అన్నారు. పిఓపి విగ్రహాలలో వాడే రసాయనాల ద్వారా నీరు కలుషితమవుతుందని, దీనివల్ల అనేక వ్యాధులు వ్యాపించడంతోపాటు నీటిలో జీవించే జల రాశులకు ప్రాణహాని కలుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ నెల 18 నుండి 27 వరకు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, జిల్లాగ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్డీఓ బ్రహ్మచారి, డీఎస్పీ నాగభూషణం,భానుపురి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న ఎస్‌ఎం.రఫీ



**హుజూర్‌నగర్,సెప్టెంబర్10,మనంన్యూస్ :** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎస్‌ఎం. రఫీ కోదాడ కేఆర్ఆర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తూ ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. రెడ్‌క్రాస్ సోసైటి హైదారాబాద్ వారు ప్రతిసంవత్సరం ఉత్తమ అధ్యాపకులకు ఇచ్చే అవార్డుల కార్యక్రమంలో భాగంగా ఎస్‌ఎం. రఫీని ఎంపిక చేశారు. శనివారం రాత్రి హైదారాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రాండ్ సరోజినినాయుడు వనిత విద్యాలయం అడిటోరియంలో రెడ్‌క్రాస్ సోసైటి అధ్యక్షులు మామిడి భీంరెడ్డి, మాజీ హైకోర్టు న్యాయమూర్తి నేరెళ్ళ మాల్యాద్రి వనితి మహ విద్యాలయ ప్రిన్సిపల్ డా.శోభరాణిల చేతుల మీదుగా ఎస్‌ఎం. రఫీకి షీల్డ్ అందజేసి గజమాల, శాలువతో సత్కరించారు. ఎస్‌ఎం. రఫీకి ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం పట్ల కేఆర్ఆర్ కళాశాల అధ్యాపక బృంధం, హుజూర్‌నగర్ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంసీ బోర్డు మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ విజయ్‌భాస్కర్, జగన్, రెడ్‌క్రాస్ సోసైటి సభ్యులు చీకూరి లీలావతి, కల్పనదత్తా, సుప్రజాలు పాల్గోన్నారు.

## మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** పర్యావరణహితమైన మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వాడడం వల్ల పర్యావరణహితంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కూడా గణేష్ చతుర్థి పండుగకు మట్టి వినాయక విగ్రహాలను వాడాలని సూచించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాల్లో మట్టి గణపతి విగ్రహాల వాడకం కొరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు ఈకో ఫ్రెండ్లీ క్విజ్ (గణేష్ ఫెస్టివల్) పోటీలు ఏర్పాటు చేస్తున్నామని, విద్యా సంస్థలు తమ విద్యార్థులను ఈ పోటీలో పాల్గొనేలా చేయాలని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనుటకు %http://tspcbquiz.glensserver.com/#/survey-registration% అనే లింకు ద్వారా విద్యార్థుల యొక్క పేరు, ఈమెయిల్, ఫోన్ నెంబరు, జిల్లా, మరియు విద్యార్థి కేటగిరీగా సెలెక్ట్ చేసుకుని రిజిస్టర్ అయితే ఇచ్చిన ఫోన్ నంబరుకు ఒక ఓటిపి వస్తుందని, ఆ ఓటీపీ ఎంటర్ చేయడం ద్వారా ఈ క్విజ్లో పాల్గొనవచ్చని, క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు రిజిస్టర్ చేసుకున్న ఈ మెయిల్ కు సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు. అలాగే ఈ క్విజ్ పోటీలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 10,000, రెండవ బహుమతిగా రూ.5,000, మరియు మూడవ బహుమతిగా రూ.3000 బహుమతులు పొందే అవకాశం ఉన్నదని తెలిపారు. విద్యార్థులు అందరూ ఈ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు పొందే అవకాశంతో పాటు మట్టి గణపతి విగ్రహాల వాడకం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. అలాగే మట్టి గణపతి విగ్రహాలను వాడే మండపాల యొక్క ఫోటోలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెబ్సైట్లో అప్లోడ్ చేసి పోటీల్లో పాల్గొనవచ్చని, జిల్లాల వారీగా గల ఉత్తమ మట్టి గణపతి యొక్క మండపానికి పదివేల రూపాయల బహుమతి వచ్చే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



# ముత్యాలమ్మా..... చల్లంగా చూడు తల్లి....

– హుజూర్‌నగర్‌లో వైభవంగా ముత్యాలమ్మ జాతర
– అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఉత్తమ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





**హుజూర్‌నగర్,సెప్టెంబర్10,మనంన్యూస్:** ముత్యాలమ్మా తల్లి.... చల్లంగ చూడమ్మా... అంటూ భక్తులు తెల్లవారుజాము నుంచే 6వ వార్డులో ఊరచెర్వు వద్ద ఉన్న పెద్ద ముత్యాలమ్మను పెద్ద ఎత్తున దర్శించుకుని మొక్కులు చెల్లించారు. హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మజాతర ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పెద్ద ముత్యాలమ్మ తల్లిని పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా స్థానిక బొడ్రాయి సమీపంలో కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించారు. డప్పుల నత్యాలతో, సాంప్రదాయ పద్ధతిలో పట్టణంలోని ప్రముఖులు, రైతులు యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి తీర్థప్రసాదాలు, మొక్కులు చెల్లించారు. రంగురంగుల కాగితాలతో, పట్టుచీరలతో ఏర్పాటు చేసుకున్న ప్రభలను అందంగా తీర్చిదిద్ది, విద్యుత్‌ధీపాలతో అలంకరించి డీజే నృత్య ప్రదర్శనతో అత్యంత ఉత్సాహంగా ముత్యాలమ్మ దేవాలయం చుట్టూ ప్రభబండ్లను తిప్పారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు...** ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని ఆదివారం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ గెల్లి అర్చనరవి దంపతులు, వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్స్ ములకలపల్లి రాంగోపి, దొంగరి మంగమ్మవీరారెడ్డి, గుండా ఫణిరాంరెడ్డి, అమరబోయిన సతీష్, కుంట ఉపేంద్రసైదులు, జక్కుల శంభయ్య, చిలకబత్తిని సౌజన్యధనుంజయ, యరగాని గుర్వయ్య, కేవిఎల్ఎన్‌రావు, వీర్లపాటి గాయత్రిభాస్కర్, కొమ్ము శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, నాయకులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, యరగాని నాగన్న, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు గుండా రమేష్, వేముల నర్సయ్య, కంచర్ల అరవిందరెడ్డి, తండు ప్రసాద్, పొనుపాటి అశోక్, అమ్మవారిని దర్శించుకున్నారు.

**పోలీస్‌బందోబస్తు.....** ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని సెంటర్‌లలో బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులు వచ్చే మార్గం ఒక వైపు,ప్రభబండ్లు వచ్చేందుకు ప్రత్యేక రూట్లు ఏర్పాటు చూసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ బందోబస్తులో హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# పార్టీకి ధరఖాస్తు చేసుకున్న కడియం రామచంద్రయ్య

**తిరుమలగిరి సెప్టెంబర్ 10 మనం న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గానికి బాజాపా తరపున ఆ పార్టీ నాయకులు కడియం రామచంద్రయ్య ఆదివారం బిజేపి కార్యాలయంలో ధరఖాస్తును సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వేల్పుల బంగారు స్వామి, హనుమంతు, వెంకన్న, సోమన్న, రాజు, రాము యాదవ్, నర్సింగ్, మహేష్, శేఖర్, రమేష్, వెంకన్న, సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసుదన్, మల్లేష్, యాదగిరి, ఎల్లయ్య, వీరేష్, సోమయ్య, మల్లయ్య, సుభాష్‌రెడ్డి, సోమిరెడ్డి, జాన్సీరాణి, ఇంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, దీన్‌దయాళ్, కళ్యాణ్, చందర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట



# స్ఫూర్తి చిరస్మరణీయం

**హుజూర్‌నగర్,సెప్టెంబర్10,మనంన్యూస్:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ భూమి భుక్తి విముక్తి కోసం పెత్తందారీ వ్యవస్థ అధిపత్యం పై పోరాటం చేసిన గొప్ప మహిళ అని ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికినీ చిరస్మరణీయమని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హజరై ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రజకులకు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని, సూర్యపేట జిల్లా కలెక్టరేట్‌కు ఐలమ్మ పేరు పెట్టాలన్నారు. ఐలమ్మ చరిత్రను, పోరాట స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో గూడెపు వినోద్, పిచ్చయ్య, వెంకటనారాయణ, వార్డు మెంబర్ అలీ, బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ సాంభశివ, వీరస్వామి, గుర్వయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు



**ఆత్మకూర్‌ఎస్ సెప్టెంబర్ 10 మనం న్యూస్:** పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్ట భద్రత కల్పించాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నెల 22 వరకు రిలే నిరహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహించిన నిరహార దీక్షలోపాల్గొని మాట్లాడుతూ..... 18 నుండి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఏలాగైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు తెవాలని దీనికి ప్రతిక్షాలు కూడా ఒత్తిడితేవాలని కోరారు. సామాజిక న్యాయమని చెప్పి అనేక మార్లు మాట్లాడిన ప్రతిపక్షాలు మౌనం వహించడం మాదిగ కులాలకుద్రోహం చేసినట్లేనని, ఇప్పటికైన పార్లమెంట్‌లో బిల్లు పెట్టి మద్దతు పలకాలని పేర్కొన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకేప్పుడని కేంద్రప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ దీక్షలో ఆ సంఘం నాయకులు గంగరాజు, చిన్ని, పవన్, నవిన్, రవీంద్ర, నాగార్జున లింగయ్య, నరేష్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడీ టీచర్లు ఎటువంటి సమ్మెలకు పాల్గొనడం లేదు

**– మినీ అంగన్వాడి టీచర్స్ నల్గొండ సెప్టెంబర్ జిల్లా అధ్యక్షురాలు ఇందిరా**


**నల్గొండ– సెప్టెంబర్ 10 (మనంన్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ ( బి ఆర్ టి యు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ ఆదేశాల మేరకు ధర్నాలు, సమ్మెలకు పాల్గొనడం లేదని నల్గొండ జిల్లా మినీ అంగన్వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఇందిరా తెలియజేశారు. ఈ రోజు నల్గొండ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి "సీఎం కెసిఆర్ గారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3989 మంది మినీ అంగన్వాడీ టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మినీ అంగన్వాడీ టీచర్లు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటాము కానీ ఎవరు ధర్నాలకు వెళ్ళవద్దు అని, ఇటీవలే కొన్ని యూనియన్ లు సమ్మెలు, ధర్నాలు చేపట్టి మినీ అంగన్వాడీ టీచర్లను రావాలని ఒత్తిడి చేస్తున్నారని" తెలియజేశారు.మినీ అంగన్వాడీలకు ఎలాంటి షరతులు విధించకుండా మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా గుర్తించడం తో పాటు ఈ మేరకు త్వరలో జీవోను సైతం విడుదల చేస్తామని అధికారులు తెలిపారు కాబట్టి మినీ అంగన్వాడీ టీచర్లు ఎలాంటి ధర్నాలకు పాల్గొనడం లేదని తెలియజేశారు. తమకు సహకరిస్తున్న మహిళ శిశు సంక్షేమ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ గారికి,మినీ అంగన్వాడీ టీచర్ల గౌరవ అధ్యక్షురాలు,శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి మరియు అధికారులకి ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమంలో మినీ అంగన్వాడీ జిల్లా కమిటీ సభ్యులు సబితా, దేవకమ్మ,పద్మ అనిత సైదమ్మ తదితరులు పాల్గొన్నారు...

## తాళ్ల వెల్లంల గ్రామంలో గ్రామదేవతలకు బోనాలు



**చిట్యాల :** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో గ్రామ దేవతలకు బోనాలు గ్రామ ప్రజలం దరూ భక్తిశ్రద్ధలతో సమర్పించడం జరిగింది. గ్రామంలోని ముత్యాలమ్మ, ఈదమ్మ, బొడ్రాయి దేవతలకు బోనాలు సమర్పించి, సకాలంలో వర్షాలు పడి రైతులు, గ్రామ ప్రజల పై అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని, గ్రామ దేవతలకి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో తాళ్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య పాల్గొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటూ, సంతోషంగా బోనాల పం డుగ జరుపుకునేలా దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొనడం జరిగింది.

## బీసీ గురుకులంలో పూర్వ విద్యార్థుల వైద్య శిబిరం



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 మనం న్యూస్** నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల పూర్వ విద్యార్థుల నావా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ,విద్యార్థులకు పదివేల రూపాయల ఆట వస్తువులు మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు వైద్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్, నావా అధ్యక్షుడు డాక్టర్ చక్రపాణి ,కిషోర్ ,మాణిక్యం నితీష్ ,రామకృష్ణ, నగేష్ ,శివాజీ, ఏటీపీ రమేష్ డి డబ్ల్యు ఆంజనేయులు, మహేష్, కాలేజీ జూనియర్ లెక్చరర్ ఫిజిక్స్ సునీత ,ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి ,జూనియర్ లెక్చరర్ బి రాములు సివిక్స్ లెక్చరర్ చంద్రమౌళి ,కాలేజ్ పాఠశాల సూపర్డెంట్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన రజక సంఘం మండల అధ్యక్షులు బాతరాజ్ సత్తయ్య



**మునుగోడు సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని మునుగోడు మండలం రజక సంఘం అధ్యక్షులు బాతరాజు సత్తయ్య ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు నేటి స్త్రీ లోకాన్నికి స్ఫూర్తిదాయని తెలంగాణలో దొరల గడిలను కూల్చి వేల ఎకరాలను పంచిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె త్యాగం నీటి సాధించిన తెలంగాణకు మార్గదర్శిని అని కొనియాడారు. తెలంగాణ తల్లిగా ఐలమ్మ పేరు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రేవెల్లి సైదులు ఆనగంటి నరసింహ, పగిళ్ల సత్యం, సుధాకర్, లింగస్వామి, యాదయ్య ,వెంకటయ్య, ఐతరాజు సత్యం, బొడ్డు నాగరాజు గౌడ్, నరేందర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది రామ రాజ్యమే, కాషాయ జండా ఎగరవేయడం ఖాయం

**– భాజపా జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు**



**వలిగొండ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క మచ్చగిరి ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్యామ్ సుందర్ రావు పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం పలువురు యువకులు గ్రామ శాఖ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన జరుగుతుందని, నియంతృత్వ కేసిఆర్ ను గద్దె దించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు అన్నారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని కేసిఆర్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని వారు అన్నారు. 1200 ల మంది బలిదానాలతో ఏర్పాటు అయిన తెలంగాణ ఫలాలు కేవలం కేసిఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. కుటుంబ పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేసి ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటు కోరకు భాజపా పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. మరి కొద్ది రోజుల్లో ఆయుష్మాన్ భారత్ కార్డులను సెప్టెంబర్ 17 సందర్భంగా అందరికీ అందజేస్తామని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, రాజశేఖర్ రెడ్డి, రాచకొండ కృష్ణ, చిరిగే శ్రీనివాస్, తరుణ్, భచు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్ వెలిమినేటి వెంకటేష్, కొత్త రామ చందర్, యాస ఆయిల్ రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జి జక్క నర్సిరెడ్డి, రుద్రపల్లి మచ్చగిరి, పొలబోయిన శేఖర్, జక్కల్ మచ్చగిరి కాడిగాల్ల రాజు, రవి, కొత్త మచ్చగిరి, కాడిగల్ల మధు, సిహెచ్ నరేష్, కొత్త శివ, జక్కల శ్రీకాంత్, సురేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**భువనగిరి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన సాయిధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నాడు జిల్లా కలెక్ట?

## -వీరనారి ఐలమ్మ పోరాటం తెలంగాణ మహిళలకు ఆదర్శం కావాలి



**చండూరు– సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ) :** గట్టుప్పల్ మండలం/ తేరటుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి అధికారికంగా నిర్వహించారు, ఈసందర్భంగా ఎంపీటీసీ గోరిగే సత్తయ్య %�ు% సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐన చాకలి ఐలమ్మ ఆనాడు విసునూరు దేశముక్ రజకర్లతో తెలంగాణ ప్రాంతంలో ప్రజలను మహిళనను ఏకం చేసి రోకలి బండ కారం పొడి వర్శేలతో తెగించి పోరాటం చేసి రజకర్లను విసునూరి దేశముకులని తరిమికొట్టారని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు మహిలలు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆమె ఆశయాలను సాధించాలని తెలిపారు, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆమె చేసిన పోరాటాలకు గుర్తింపుగా అధికారికంగా జయంతి మరియు వర్ధంతి ని జరిపించడం మంచిదని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్ట ప్రభాకర్, మండలి కృష్ణ, చండూర్ %ఖీూజ% డైరెక్టర్ గిరి సత్తయ్య, రజక సంఘం నాయకులు పగిళ్ళ బిక్షం, నర్సింహ, బరిగెల రవి, గోరిగే శంకర్, పబ్బు మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి : కూరెళ్ళ శ్రీను



**చిట్యాల, సెప్టెంబర్ 10(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను భారతీయ జనతా పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం ఇవ్వాలని ఆదివారం దరఖాస్తు చేసుకోవడం జరిగింది... తాను గత15 సంవత్సర నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ లో ప్రథమ వర్ష పూర్తి చేసుకొని అదే విధంగా భజరంగ్ దళ్ మరియు వివిధ హిందూ సంస్థ లో పని చేసి తద్వారా 2006 నుండి 2009 వరకు విద్యార్థి పరిషత్ ఏబీవీపీ లో పని చేసి విద్యార్థి సమస్యలపై పోరాటం చేయడం జరిగింది. ప్రస్తుతం చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సేవలు అందిస్తూ వివిధ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ అభివృద్ధి కి నావంతు కృషి చేయడం జరిగింది.. కావున ఈ సారి భారతీయ జనతా పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఒక అవకాశం ఇవ్వాలని ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

## జనరల్ స్టోర్( కిరాణం) ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి.



**మునుగోడు సెప్టెంబర్ 10(మనం న్యూస్):** మండల కేంద్రంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ మునికుంట్ల నాగమణి భూపాల్ గారి జనరల్ కిరాణం స్టోర్ ను ఆదివారం రోజున టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో జనరల్ స్టోర్ ను రిబ్బన్ కట్ చేసి కిరాణం షాపును ఓపెన్ చేశారు. గ్రామ ప్రజలకు అన్ని సరుకులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మునికుంట్ల పరమేష్, వార్డ్ మెంబర్ పంతంగి రవి, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బందు పథకాలన్ని బంద్ అయ్యే పరిస్థితికి వచ్చింది

**– జూలకంటి రంగారెడ్డి**



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 మనం న్యూస్:** నాగార్జునసాగర్...కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు అన్ని చివరికి బంద్ అయ్యే పరిస్థితికి వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మరియు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ స్వర్గీయ సత్తెమ్మ మొదటి వర్ధంతికి హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా అడిగే వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో పథకాలన్నీ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు నలుగురికి ఇచ్చి మిగిలిన వారికి గెలిచిన తర్వాత ఇస్తానని ప్రజలను మోసం చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా నేను అడ్డుకుంటానని కేసీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి 9 ఏండ్లు రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వానికి తొమ్మిదిన్నర ఏళ్ళు పూర్తవుతుందని ఈ రెండు పార్టీలు కూడా ఓట్ల కోసం ప్రజల ముందుకు వచ్చి మూడవసారి మాకు అధికారం ఇవ్వాలని రాబోతున్నారని ప్రతి ఓటరు ఆలోచించాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మొదటి రెండవసారి ఎన్నికలలో లోని మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏంటి ఆ హామీలు ఎంతవరకు నెరవేరాయి అనేది పరిశీలించుకోవాలని అన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకువచ్చే బిల్లులు దేశ భవిష్యత్తుని ప్రజలందరి భవిష్యత్తుపై ఆధారపడి ఉందని కేంద్ర ప్రభుత్వం తీసుకునే మంచి నిర్ణయాలు ప్రజల సమస్యలు చాలావరకు పరిష్కారం అవుతాయని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే నష్టం జరుగుతుందని ప్రజలు నష్టపోతారని అన్నారు. 9 సంవత్సరాల కాలంలో మోడీ అనుసరించిన విధానాలు తీసుకొచ్చిన చట్టాలు కూడా దేశానికి సమాజానికి ప్రజలకు నష్టం కలిగించే విధంగానే ఉన్నాయని అన్నారు. నూటికి 80 శాతం మంది వాళ్ళ శ్రమతో సంపాదించుకున్న సంపదను పన్నులుగా చెల్లిస్తుంటే బడా బాబులు బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొడుతున్నారని అన్నారు.అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తానని ధరను నియంత్రిస్తానని చెప్పి నియంత్రించగా పోగా హద్దు అదుపు లేకుండా గత ప్రభుత్వాల కంటే కూడా బరితెగించి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచడం జరిగిందని అన్నారు. ప్రజలపై మోయలేని భారం జీఎస్టీ రూపంలో తీసుకువచ్చి ప్రజలపై భారం మోపుతున్నారు అన్నారు. రాష్ట్రాలకు ఉండే అధికారాలన్నీ కూడా తమ గుప్పిట్లో ఉంచుకోవడం జరిగిందని తెలిపారు. పన్నుల మీద పన్నులు వేసి ఆదాయం రాబడుతున్నారని ఉన్న ఆస్తుల నమ్మి ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు.మోడీ ప్రభుత్వం అధికారులకి రాకముందు 60 లక్షల కోట్లు అప్పు ఉంటే మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటి 50 లక్షల రూపాయల అప్పులు తీసుకువచ్చి ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వం కాదని ప్రజల వ్యతిరేక ప్రభుత్వమని కేవలం కొద్దిమంది బడా సంపన్నులుగా కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు ఆదానికి ఆస్తి కేవలం 50 వేల కోట్లు ఉండేదని ఈరోజు ఆదాని ఆస్తి 11 లక్షల కోట్లకు చేరిందని అన్నారు. ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని విచ్చిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసి రెడ్డి పాండురంగారెడ్డి. తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోవర్ధన్, కోటిరెడ్డి, శంకర్ నాయక్,రమేష్, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్



**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ లోని హిల్ కాలనీ వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ..అరాచకాలకు, అణచివేతకు ఎదురెళ్లి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బీసీ లందరికీ సీఎం కేసీఆర్ గారి సారథ్యంలోనే న్యాయం జరుగుతుందని కులవృత్తిదారులందరూ కెసిఆర్ వెంటే నడవడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు ఎమ్మెల్యే భగత్ అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ అనూష శరత్ రెడ్డి, జిల్లా రజక సంఘాల కన్వీనర్ పగిల్ల సైదులు, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ బిన్నీ, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవుదొడ్డి రాహుల్ యాదవ్, నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు,పూరె శ్రీనివాసు, మున్సిపల్ వార్డ్ నెంబర్ మంక్త నాయక్, సిరికొండ మధు, ఎదారి నాగార్జున, ఇస్తారి పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు



**మునుగోడు సెప్టెంబర్ 10(మనం న్యూస్):** మండల కేంద్రంలోని రావిగూడెం గ్రామంలో ఆదివారం రోజున గ్రామ ప్రజలు అంగ రంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి కి డప్పు చప్పులతో బోనాలను సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో పోరాడుదాం



**గుండాల, సెప్టెంబర్ 10 మనం న్యూస్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు ను ప్రజా సమస్యల పరిష్కార కోసం యువతి యువకులు ప్రజా ఉద్యమాల్లోకి వచ్చి పోరాడాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువా పార్టీల్లో చేరిక వల్ల తాత్కాలిక ఉపశమనం తప్ప దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరవని తెలిపారు చిట్యాల ఐలమ్మ నేటి యువతకు ఆదర్శమని ప్రజా సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం పోరాటమే అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా పరిషత్ కోఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ సిపిఎం మండల కమిటీ సభ్యులు పోతన బోయిన సత్యనారాయణ చిందం ప్రకాష్ పల్లెర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**కోదాడ,సెప్టెంబర్ 10 మనం న్యూస్:** కోదాడలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,పేద బతుకుల విముక్తి కోసం విరోచిత పోరాటం చేసి కుటుంబాన్ని కోల్పోతూ కూడా ఎంతో పోరాటం చేసిందని,అలాంటి వీర వనిత చాకలి ఐలమ్మ వారసులకు 115 అసెంబ్లీలలో ఒక్క సీటు కెటాయించలేదని కులాన్ని వృత్తికి మాత్రమే పరిమితం చేయడం కోసం కుల పథకాలతో మభ్యపెడుతుందని తెలిపారు. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి చిట్యాల ఐలమ్మగా కొనయాడి ఇప్పుడు జిల్లాకు పదివేల రూపాయల బడ్జెట్ కేటాయించి తూతూమంత్రంగా జయంతులు నిర్వహిస్తున్నారని అన్నారు.దాదాపు 27 లక్షల జనాభా గల రజక కులాన్ని చిన్నచూపు చూస్తున్నారని వాపోయారు.బహుజన సమాజ్ పార్టీ బిసిలకు 70 సీట్లలో భాగంగా రజకులకు ఐదు నుంచి ఆరు సీట్లు కెటాయిస్తానని మాట ఇచ్చిన ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ప్రతి పార్టీ ఓట్ల కోసం ఆమె త్యాగాన్ని కొనియాడుతూ విగ్రహాలకు దండలేస్తున్నారే తప్ప రజకులకు ఎక్కడా ప్రాధాన్యత కలిపించడం లేదని,ఎన్నో చోట్ల బహిష్కరణలకు గురవుతున్నారని,యువతి,యువకులు సమాజంలో అన్యాయాలకు,అత్యాచారాలకు బలవుతున్న ఎవరు పట్టించుకునేవారు లేరని వాపోయారు.ప్రతి ఒక్క తెలంగాణ అన్నా తమ్ముళ్లు ,,అక్కా చెల్లెళ్ళు ఆమె చేసిన పోరాటాలని స్ఫూర్తిగా తీసుకోని బహుజన రాజ్యం కోసం పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి దశరథ,జిల్లా ఈసి మెంబర్ మాతంగి ఏసుబాబు,జిల్లా మహిళ నాయకురాలు అంతోటి జ్యోతి,నియోజకవర్గ అధ్యక్షులు కంభంపాటి శ్రావణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి యరసాని కృష్ణ,కార్యదర్శి మరియు మోతె ఇంచార్జి కాంపాటి వీరస్వామి,నియోజకవర్గ కార్యదర్శి మరియు మునగాల ఇంచార్జి కోట మన్మధుడు,చిలుకూరు మండల అధ్యక్షులు కొండా ఉపేందర్ గౌడ్,అనంతగిరి మండల అధ్యక్షులు నూకల గోపాలస్వామి యాదవ్,కోదాడ మండల అధ్యక్షులు మేరె యల్లారావు, కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ అజార్ బాబా,నియోజకవర్గ నాయకులు నెమ్మది సురేష్,పవన్,గద్దల వీరబాబు,చిట్టిబాబు,షేక్ ఖాసీం, వెంకటేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్ చారిటబుల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**గుండాల,** మండలంలోని మాసాన్ పెల్లి గ్రామానికి చెందిన పాలడుగు ఆగమల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను ఆదివారం రోజున పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంగా సంతోష్ రెడ్డి పరామర్శించి వారికి ఆరువేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో కామెడీ రవీందర్ మెండే గుజ్జుల సోమన్న బత్తిని స్వామి లగ్గాని నవీన్ పాలడుగు నరసయ్య తిరుపతి మహేష్ సంతోష్ శివకుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎంబిబిఎస్ సీట్ సంపాదించిన విద్యార్థులను సన్మానించిన కోదాడ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వంటేపాక జానకి యేసయ్య

**కోదాడ,సెప్టెంబర్ 10 మనం న్యూస్:** స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పెయిత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో నీట్ లో ఎంబీబీఎస్ సీటు సంపాదించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వంటేపాక జానకి యేసయ్య పాల్గొని విద్యార్థులను శాలువా బొకేతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంపాదించుకున్న తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఇటీవల ఎంబిబిఎస్ లో సంపాదించిన విద్యార్థులు జాసుమ్ ప్రసాద్,జోష్న,సత్యంబాబుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఇట్టి మెడికల్ కాలేజీల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు బాగా చదివి ఎంబిబిఎస్ లో సీటు సంపాదించుకుటున్నారని అన్నారు. ఉమ్మడి



రాష్ట్రంలో ఎంతో కష్టపడి చదివిన పేద విద్యార్థులకు సీట్లు లభించకపోవడం వల్ల ఎంతమంది పేద విద్యావంతులు వెనుకబడిపోయారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదవారికి ఉన్నత చదువులు చాలా దగ్గర అయ్యాయని కోదాడ నియోజకవర్గంలో చదువుకునే విద్యార్థులకు శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఎంతో సహకారం అందిస్తున్నారని అన్నారు.ఈసారి కూడా ఆయనే అధిక మెజార్టీతో గెలుస్తారని పేద వర్గాలకు సహకారంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఆఫీసర్ కె వి ప్రసాద్,గిరిజన ఉపాధ్యాయ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ నాయక్,మోజస్,కళ్యాణ్,విజయానంద్,కోయిల,సైదులు,రాంబాబు,డేవిడ్,మేరమ్మ,ద్రాక్షావల్లి,రాణి,జ్యోతి,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి



**వలిగొండ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** వలిగొండ రాజీవ్ గాంధీ బొమ్మ దగ్గర వీరనారి వనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రజకులు ఏడు లక్షల ఓటర్స్ ఉన్నారని, జనాభా లెక్క ప్రకారం మాకు అసెంబ్లీలో సుమారు ఏడు సీట్లు ఇవ్వగలరని, అదేవిధంగా ఒక పార్లమెంట్ సభ్యులు ఇవ్వాలి కానీ రజకులను చిన్న చూపుగా చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కనీసం నామినేట్ పోస్టులను భర్తీ చేయాలని, ఎమ్మెల్సీ ఇవ్వాలని రజకులం డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేని ఎడల గెలిపించే సత్తా లేకున్నా ఓడించే శక్తి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసలు యాదగిరి, ప్రవీణ్ కుమార్, శంకరయ్య, కనకాల కిష్టయ్య, శ్రీకాంత్, ప్రశాంత్, సాయి, ఆరోగ్యం, నరసింహ, లక్ష్మయ్య, వలిగొండ యూత్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 38 వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్



**మునుగోడు సెప్టెంబర్ 10(మనం న్యూస్):** మండల కేంద్రంలోనీ చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ హాజరై చాకలి ఐలమ్మకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యం,బంగారు రవి,ఐతరాజు సత్యం,బిసిసంఘం నాయకులు అక్కెనపల్లి సతీష్, ఐతరాజుసత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**చింతపల్లి**

**సెప్టెంబర్ 10 (మనం న్యూస్):**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వైష్ణవ ఆచార సంప్రదాయ ప్రకారం.. కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 8 నుంచి 10 వరకు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా వేడుకలు ముగించడం జరిగింది. శనివారం రాత్రి శ్రీ రుక్మినీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి ఉత్సవమూర్తులను వివిధ రకాల పువ్వులతో ఏర్పాటు చేసిన పల్లకి సేవలో గ్రామ పురవీధుల గుండా భక్తులు ఊరగించారు. శ్రీ వేణుగోపాల స్వామికి జై అంటూ గ్రామంలో స్వామివారిని ఊరేగిస్తూ... దేవాలయ ప్రాంగణంలో రచ్చబండ వద్ద దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కాశగోని యాదయ్య, గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమం చేపట్టారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కోదాడ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు దాఖలు చేసిన ఓర్సు వేలంగి రాజు

**కోదాడ,సెప్టెంబర్ 10 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా.. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు కోదాడ నుంచి అసెంబ్లీ స్థానానికి బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో



దరఖాస్తు దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గానికి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటివరకు ఎమ్మెల్యేగా ఎవరు లేరని ఇక నైనా వడ్డెర కులానికి సంబధించి నాకు కోదాడ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి పార్టీ నుంచి అవకాశం ఇవ్వాలని కోరారు.కోదాడలో బిజెపి పార్టీ బలోపేతం కోసం తను అహర్నిశలు ఎంతో కృషి చేశానని జైలుకు కూడా పోయానని తన ఆస్తులను కూడా ధ్వంసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ,మునగాల పార్టీ అధ్యక్షులు బి కృష్ణ ప్రసాద్,డి సత్యనారాయణ,దున్న సతీష్,శ్రీనివాస నాయక్,చల్ల వెంకట క్రిష్ణ,గాథరి పుల్లారావు,బేతు శ్రీరామ్,టీ మధు సూధన్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మండలంలొ ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**చండూరు- సెప్టెంబర్ (మనం న్యూస్):** మండలంలోని పలు గ్రామాలలో, మున్సిపల్ కేంద్రంలోనూ ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ ఊరా బోనాలు డప్పు వాయిదాల, పూనకాల మధ్య ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో వచ్చి బొడ్రాయి, ముత్యాలమ్మ, కోట మైసమ్మ దేవాలయాల వద్ద అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ దోటీ సుజాత వెంకటేష్, కౌన్సిలర్లు కోడి వెంకన్న,అనపర్తి శేఖర్,గుంటి



వెంకటేశం, వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లింగోటం గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**నాంపల్లి మండలం: మనం న్యూస్ :** బోనం ఎత్తుకున్న నాంపల్లి మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి లిలిఈ రోజు నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా నాంపల్లి ఎం పి పి ఏడుదోడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి బోనం ఎత్తుకొని గ్రామ మహిళలతో,ఆడ పడుచుల తో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం పి పి గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బోనాల పండుగ మన తెలంగాణ సంప్రదాయ పండుగ,ఈ పండుగ ద్వారా గ్రామ దేవతల ఆశీస్సులు తో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: తక్కలపల్లి మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సింహారెడ్డి



**చింతపల్లి సెప్టెంబర్ 10(మనం న్యూస్):**

గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తక్కల్లపల్లి మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సిరెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తక్కల్లపల్లి గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తెలంగాణ సంప్రదాయ ప్రకారం ఆడపడుచులు బోనాలు జరుపుకోవడం చాలా అభినందనీయమన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ సమస్యలను పరిష్కరిస్తా:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,సెప్టెంబర్ 10 మనం న్యూస్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.అక్కడి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.వార్డులో ప్రధానంగా సిసి రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పడంతో వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయించగా అందులో విడుదలైన 20 కోట్లతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.గత ప్రభుత్వాల పాలనలో కోదాడ పట్టణంలో త్రాగునీటి కోసం ట్యాంకర్ల కొరకు రోజుల తరబడి వేచి చూసే పరిస్థితి ఉండేదని నేడు మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగనీరు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్య పెట్టడానికి పార్టీల జండాలతో ఓట్ల కోసం వస్తారని మాయమాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు.ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం స్థానికులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి గజములతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పత్తిపాక జనార్దన్ వర్మ,గ్రంథాలయ చైర్మన్ షేక్.రహీం,కౌన్సిలర్ ఖాదీర్ పాష,అప్పారావు,వంటి పులి శ్రీను,తిప్పని పురుషోత్తం,సతీష్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,సూర్య,సుధాకర్,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

## -సిపిఎం మండల కో కన్వీనర్ కుర్ర శివ నాయక్



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 10, (మనం న్యూస్ ):** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల కో కన్వీనర్ కుర్ర శివ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రం లో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు డెబ్బై వేల మంది అంగనవాడి ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని,వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అధిక మంది ఉన్నారని అన్నారు.గత 45 సం,,పైగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు అయినా వీరికి కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు లేవని తెలిపారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం నేటికీ సౌకర్యలు కల్పించలేదని అన్నారు . దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని అన్నారు.మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగాలకు హెల్త్ కార్డులు ఇచ్చారు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తదితర రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు . అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పైన ఆగస్టు 18న అంగన్వాడి సంఘాలతో ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ జాయింట్ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశం లో ఐసిడిఎస్ కమిషనర్ ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారని తెలిపారు . పైగా నిర్దిష్టమైన హామీలు ఇచ్చి . మిగిలిన అంశాల పైన పరిశీలినతరం పరిష్కారం చేస్తామని మంత్రి తెలియజేశారని గుర్తు చేసారు . కానీ ఆగస్టు 25న మంత్రి ఇచ్చిన హామీలకు భిన్నంగా అతి తక్కువ రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు ఒక లక్ష రూపాయలు,హెల్పర్లు మినీ టీచర్లకు 50 వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.బెనిఫిట్స్ అతి తక్కువ నిర్ణయించడం వేతనాలు పెంపు ఇతర సమస్యల పైన ప్రభుత్వం స్పందించలేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగనవాడి ఉద్యోగాల తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని తెలిపారు . రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్న సమయంలో అంగన్వాడి ఉద్యోగాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా ఆలస్యం చేయడం వల్ల అంగన్వాడీ ఉద్యోగాల ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు.అంగన్వాడి ఉద్యోగాలను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరినారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగనవాడి ఉద్యోగులకు గ్యారెంటీ చెల్లించాలని అన్నారు .రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షల హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలి వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని తెలిపారు.రిటర్మెంట్ వయసు 60 సంవత్సరాలు నిర్ణయించాలని చెప్పారు.ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు చెల్లించి,సీనియార్టీని పట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలని,ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలని కోరినారు.గత నిబంధనల ప్రకారం %౦౦ఎ% అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు .బి ఎల్ ఓ డ్యూటీలు ర ద్దు చేయాలని,ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులను చేయించకూడదని తెలిపారు. మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించి సర్క్యులను వెంటనే జారీ చేయాలని కోరినారు.ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని పక్క భవనాలు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగనవాడి టీచర్లకు 1500/- హెల్పర్లకు 750/- మినీ వర్కర్లకు 1250/- రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్తో సహ చెల్లించాలని కోరినారు.2017 నుండి టీఏడీఏ ఇంక్రిమెంట్ ఇన్చార్జి అలివేన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలని దీనికి సరిపడా బడ్జెట్ను వెంటనే రిలీజ్ చేయాలని అన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేసి ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పిల్లలకు 1.15 పైసలు నుండి 5 రూపాయలకు గర్భిణీ బాలింతలకు 2.40 పైసలు నుండి 10 రూపాయలకు పెంచాలిని,డబల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని కోరినారు.అంగన్వాడి ఉద్యోగాలకు ఆసరా, కళ్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని అన్నారు..అంగన్వాడి ఉద్యోగాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలి వేతనాలతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని కోరినారు.అంగన్వాడి ఉద్యోగాలకు మట్టి ఖర్చులు 50 వేలు చెల్లించాలని అన్నారు.మూడు సంవత్సరాల రేషన్ షాప్ ట్రాన్స్పోర్ట్ చార్జీలను తక్షణమే చెల్లించాలని అన్నారు.జీవో నెంబర్ 14,19,8 లను వెంటనే సవరించాలని తెలిపారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని అన్నారు.ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు చేర్చుకోవద్దని ప్రైవేటు పాఠశాలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరినారు. ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను పరిగణంలో తీసుకొని అంగన్వాడి ఉద్యోగాల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 11 నుండి సమ్మెలు పోరాటాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా బోనాల పండగ



**చింతపల్లి సెప్టెంబర్ 10 ( మనం న్యూస్):** లిచింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి %�d% ముత్యాలమ్మ గ్రామ దేవతలకు బోనాలతో ప్రత్యేక పూజలు మహిళా భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించి మాట్లాడారు.

## బండి సంజయ్ కు డల్లాస్ లో ఘన స్వాగతం పలికిన యుగ ప్రవీణ్



**నల్గొండ –సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ) :**భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ విదేశీ పర్యటన నిమిత్తం డల్లాస్ లో శ్ బండారు ప్రసాద్(బీజేపీ నల్గొండ పార్లమెంటు ఇంచార్జ్) మేనల్లుడు ఏదుపాటి యుగ ప్రవీణ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 1993 లో బండారు ప్రసాద్ గారితో అనుబంధం ఉందని ఇద్దరం కలిసి స్కూటర్ మీద ప్రయాణించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని యుగ ప్రవీణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పానగల్లో ఘనంగా ముత్యాలమ్మ పండుగ

### – హాజరైన గుత్తా అమిత్ రెడ్డి

**నల్గొండ- సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ) :** నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ లో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ బొంత శ్రీనివాస్,బొంత అశోక్ సైదులు,అయితగాని స్వామి గౌడ్ ,కంచరకుంట్ల గోపాల్ రెడ్డి,శ్రీరామదాసు హరి కృష్ణ , ఉయ్యాల నరేష్,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం పొందిన నాగార్జునపూ రామలింగేశ్వర చారి



**కోదాడ సెప్టెంబర్ 10 మనం న్యూస్** :సెప్టెంబర్ ఐదున జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగార్జునపూ రామలింగేశ్వర చారి ఎంపికైనారు . ఈయన గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లోని మోడల్ స్కూల్ లో టీజీటీ గా పనిచేస్తున్నారు.ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని రామలింగేశ్వర చారిని కోదాడ నియోజకవర్గపు విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించటం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామలింగేశ్వర చారి బోధనతోపాటు విద్యార్థులలో సామాజిక అంశాలపై నైపుణ్యం పెరిగేలా చొరవ చూపటంతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గపు విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అనంతారపు కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి ఆకవరపు రవీంద్రనాథ్ ఠాగూర్,ఉద్దోజు శ్రీనివాస చారి,కొప్పోజు జ్యోతి,కోదాడ ఎంపీడీవో విజయశ్రీ,రాగిఫణి సత్యనారాయణ,విశ్రాంత ఉపాధ్యాయులు భద్రయ్య చారి,ఇటికాల సురేష్,మదారి ఓంకార్,వెగ్గళపు నరసింహ చారి,వెగ్గలపు కిషోర్ బాబు విశ్వరూపచారి,బొద్దుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# 7 వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు

## -సంఘీభావం తెలిపిన ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు భీమయ్య



**నల్గొండ- సెప్టెంబర్ 10( మనం న్యూస్ ) :** సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి ఏడవ రోజు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఘనపురం భీమయ్య మాట్లాడుతూ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,మినిమం టైం స్కేల్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్ మరియు పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, మేస్సెంజర్లు, పార్ట్ టైం ఇన్స్ ట్రక్టర్లు, కేజీబీవి మరియు యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పీఈటి, ఎఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్స్ ట్రక్టర్స్, వంటమనుషులు, వాచ్మెన్లు, అటెండర్లు మరియు కేజీబీవీ టైప్ -4 (మోడల్ స్కూల్ హస్టల్స్ లో పనిచేస్తున్న కేర్ టెకర్, ఎఎన్ఎం,కుక్స్,వాచ్ వుమేన్స్ మరియు జిల్లా స్థాయిలో ఎపిఒ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎల్ఎంటి , డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్ గా వివిధ స్థాయిలో పనిచేస్తున్నారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలుచేస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కెజిబివి, యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలును అమలు చేసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అందేం శ్రీనివాస్ గౌడ్, ఎస్టీయూ జిల్లా నాయకులు మురారిశెట్టి రమేష్, సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగ సంఘం అధ్యక్షుడు తిరందాసు సంతోష్ కుమార్,ధార వెంకన్న,కొండ చంద్రశేఖర్, మోలుగురి క్రిష్ణా,గన్నెబొయిన లింగయ్య,చౌడోజు శ్రీధర్, బంటు వెంకటేశ్వర్లు,కేసాని లక్ష్మీ,రాధిక ,ప్రవళిక,శంకర్,రవిందర్,వెంకట క్రిష్ణా,ప్రమీల, చంద్రకళ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**కోదాడ,సెప్టెంబర్ 10 మనం న్యూస్:** నిత్యం క్రీడల సాధన తో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగా అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అనేక మండలాల్లో క్రీడా ప్రాంగణాలు మీని స్టేడియంలో నిర్మించామన్నారు.ప్రతి పాఠశాలకు క్రీడల సామాగ్రి కొనుగోలుకు వేలాది రూపాయల నిధులు కేటాయించిన మన్నారు.స్కూల్ గేమ్స్,మండల గేమ్స్,కళాశాల స్థాయి గేమ్స్ నిర్వహిస్తూ ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేసి వారిలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ప్రస్తుత ప్రజలు సామాజిక మాధ్యమాలతో కాలం గడుపుతూ శారీరక శ్రమకు దూరంగా ఉన్నారని,క్రీడలు మేధస్సుకు విజ్ఞానం పెంపుదలకు క్రీడల సాధన ఎంతో ఆవశ్యకమన్నారు.కోదాడలో క్రికెట్ క్రీడా అభివృద్ధికి కోదాడ క్రికెట్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు .వృత్తిపరంగా ఒత్తళ్లతో ఉన్న వారికి క్రీడలు ఎంతో మేలు చేస్తా అన్నారు.క్రికెట్ క్రీడ లో జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని కోరారు.ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్,ప్రీమియర్ లీగ్ కెప్టెన్ కెప్టెన్ కోదాడ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు షేక్ సిద్దిక్ లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే బ్యాటింగ్ బౌలింగ్ చేసి క్రీడాకారులను హుషారు ఎత్తించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్,కోదాడ క్రికెట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య,కన్వీనర్ చందా శ్రీనివాసరావు,ప్రెస్ పబ్లిసిటీ ఇంచార్జ్ బడుగుల సైదులు,సభ్యులు తీగల నరేష్,నాగేశ్వరరావు,డి లక్ష్మీనారాయణ,ఖాజా,సురేష్,అంకిరెడ్డి,జబ్బార్,పట్టణ కౌన్సిలర్లు కదిర్ పాషా,ఒంటి పులి రమా శ్రీనివాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెర్ల మంజుల కూతురు చదువు కోసం 45 వేల రూపాయలు సాయం



**మనం మోత్కూర్ :** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మొక్కెర్ల మంజుల ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమెతో చదువు కున్న నల్లగొండ డివిఎం కాలేజీ మిత్రులు సైదులు, కరుణాకర్, సురేం దర్లు. మంజుల కూతురు చదువు కోసం ఆదివారం రూ. 45 వేల రూపాయల సాయాన్ని మంజుల తల్లికి అందజేశారు. నిరుపేద కుటుం బానికి చెంది, తల్లిదండ్రులు లేని మంజుల కూతురు ఇంటర్మీడియట్ బైపీసీలో 961 మార్కులు సాధించి ఎంబిబిఎస్ చేయాలనే లక్ష్యంతో ఉండగా విషయాన్ని తెలుసుకున్న మంజుల మిత్రులు సాయాన్ని అందించినట్లు తెలిపారు.

## బారాస నేత భాస్కర్ మృతి పట్ల పలువురు సంతాపం



**వేములపల్లి సెప్టెంబర్ 10( మనం న్యూస్):** భారస నేత మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పుట్టల భాస్కర్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మృతదేహాన్ని హైదరాబాద్ హాస్పటల్ వద్ద సందర్శించారు. మృతదేహాన్ని వేములపల్లిలోని తన స్వగృహానికి తరలించగా మండల కేంద్రంలోని పలువురు నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి భాస్కర్ ఇంటి వద్దకు చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి వేములపల్లి గ్రామ ప్రజలకు భాస్కర్ చేసిన సేవలు మరువలేనివిని ఆయన అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ,సర్పంచ్ చిర మల్లయ్య యాదవ్, టిఆర్ఎస్ నాయకులు మజ్జిగ సుధాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య,శేఖర్ రెడ్డి, తెదేపా నాయకుడు జడ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, మరి ఎలియాస్, మాలికాంతరెడ్డి, చొక్కయ గౌడ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బొనమెత్తిన ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్10 ( మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలో ముత్యాలమ్మ తల్లి బోనాలను ఆదివారం రోజున ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కుసుకుంట్లా ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.బోనంమెత్తి ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ప్రతీ ఒక్క పండగ ఘనంగ నిర్వహించలని ముత్యాలమ్మ దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని ముత్యాలమ్మ తల్లి కి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పెరమాల్ల ప్రణయ్, నాయకులూ పాల్గొన్నారు.

## చింతల సత్యనారాయణ రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషిచేస్తాం



**మనం మోత్కూర్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దివంగత చింతల సత్యనారాయణ రెడ్డి జయంతి ఆదివారం ఆయన స్వగ్రామం బుజీ లాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ చింతల సత్యనారాయణ రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనే వాడని, ఆయన లేకపోవడం రెడ్ క్రాస్ కు తీరని లోటు అని పేర్కొన్నారు ,ఆయన ఆశయ సాధన కోసం నిరంతరంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి సతీమణి చింతల అరుణ, కూతురు శ్వేత, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ ఎన్ చారి, మాజీ సర్పంచ్ చేతరాసి అంజయ్య ,రెడ్ క్రాస్ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మచ్చగిరి స్థానికులు పాల్గొన్నారు.

## కదంబ పుష్పలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 10.**

**(మనం న్యూస్ ):**

మండల కేంద్రం లోని మహిషాసుర మర్థిని అమ్మ వారి ఆలయం లో ఆదివారంశ్రావణమాసం సందర్భంగా అమ్మ వారికి ఎంతో ఇష్టమైన కదంబ పుష్పాలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ అమ్మ వారికి దశమహావిద్యలలోని అమ్మవారి యొక్క రూపాలను అష్టోత్తర నామాలతో పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెల్లటూరి రామ్మోహన్, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లింల రక్షణకు ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి

**– జమియాత్ ఉలేమా మహాసభలో పలు తీర్మానాలు – వర్షాన్ని లెక్కచేయకుండా భారీ సంఖ్యలో పాల్గొన్న ముస్లింలు**

**నల్లగొండ –సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ):** జమియాత్ ఉలేమా మహాసభ నల్గొండ పట్టణంలోని గడియారం సెంటర్లో ఆదివారం అధ్యక్షత హజ్రత్ మౌలానా హాఫిజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ సాహెబ్ అధ్యక్షతన జరిగిన సభకు వివిధ ప్రదేశాల నుండి భారీ సంఖ్యలో పాల్గొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండాసభను విజయవంతం చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు జమీయత్ ఉలమా,హజ్రత్ మౌలానా, షాహ్ సయ్యద్, ఎహ్సానుద్దీన్ సాహెబ్,ఖాస్మి ఉపాధ్యక్షులు జమీయత్ ఉలమా ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమీఅత్ ఉలమా చేసిన ప్రతిపాదనలు 1. వెనుకబడిన ముస్లిములకు విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రస్తుతమున్న నాలుగు శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలి. 2ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లుగానే వెనుకబడిన మైనారిటీల భద్రతకోసం ఎట్రాసిటీ యాక్టును తీసుకురావాలి. ఏ మత ప్రవక్తలను కించపరిచే వారిపై లేదా మతవిద్వేషాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు లేదాసంస్థలపై కఠిన చట్టాలు రూపొందించి వారిపై కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులోవిచారించి కఠినంగా శిక్షించాలి. 4. చట్టపరమైన చర్యలు మరియు నోటిసు లేకుండా ఏ ప్రార్ధన స్థలం మరియు మత సంస్థలపై అకస్మాత్తుగా ఎటువంటి చర్యలు తీసుకోకూడదు మరియు ఈ ప్రార్థన స్థలాలకు రక్షణ కల్పించాలి. 6. స్టోన్ కట్టర్ (కాషా) కార్మికులకు ఇతర వర్గాల (చేనేత, బీడీ, గీతా కార్మికుల మాదిరిగానే 45 సంవత్సరాలపైబడిన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వాలి. ప్రస్తుత వక్ఫ్ ఆస్తుల రక్షణ మరియు అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలి మరియు వారి మెరుగైన ప్రభావవంతమైన ఉపయోగం కోసం వాటిని ముస్లిం మత సంస్థల స్వచ్ఛంద సంస్థలకు సూచించబడాలి. తద్వారా అవి రక్షించబడతాయి మరియు ఎండోమెంట్ యొక్క ఉద్దేశం కూడా నెరవేరుతుంది. 7. మత సేవకులకు (ఇమామ్ మౌజన్ పూజారి, చర్చి ఫాదర్ లకు నివాస ప్లాట్లు ఇవ్వాలి. మరియు ఇళ్ల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలి..విద్యా పాఠ్యాంశాలను సెక్యులర్గా ఉంచాలి మరియు దానికి కాషాయీకరణ కాకుండా పూర్తిగా నివారించాలి9. మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ నిధులన్నింటినీ నిజాయితీగా ఖర్చు చేయాలి. మిగిలిపోయిన నిధులను వచ్చే ఏడాది బడ్జెట్ లో వినియోగించాలి. ఉర్దూ మీడియం స్కూళ్లలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి. ఉర్దూ భాషకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి. తెలంగాణ రాష్ట్రంలోని ఇస్లాం యొక్క విశ్వవిద్యాలయాల ఫజీలతో కోర్సులను బీఏ డిగ్రీగా .పరిగణించాలి. రాష్ట్రంలో ప్రస్తుత జనాభా దామాషా ప్రకారం మైనారిటీలకు మరియు



ముస్లింలకు ఎన్నికల టికెట్లు మరియు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి. విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేనిచో నిరుద్యోగ భృతి కల్పించాలి. గడిచిన పదేళ్లలో ముస్లిములపై జరిగిన దౌర్జన్యాల (ఉదాహరణకు మక్కా మస్జిదు, ఆలేరు. ఎన్ కౌంటర్, ఖదీర్ మెదక్) పై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం. చేయాలి.. కార్యక్రమంలో మౌలానా మహ్మూద్ మదని, జాతీయ అధ్యక్షులు జమియత్ ఉలమాయె హింద్. హాఫిజ్ పీర్ షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షులు జమియత్ ఉలమా తెలంగాణ హాపిజ్ పీర్ ఖలీఖ్ అహ్మద్ సాబీర్, జనరల్ సెక్రెటరి జమియత్ ఉలమా తెలంగాణ:. మౌలానా సయ్యద్ ఎహ్సానుద్దీన్ ఖాస్మీ, అధ్యక్షులు జమియత్ ఉలమా నల్లగొండ –మౌలానా అక్బర్ ఖాన్, జనరల్ సెక్రెటరి జమియత్ ఉలమా తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం రహీంఖాన్ పేట గ్రామ ఉపసర్పంచ్ కర్రె పరమేష్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సమక్షంలో యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉపసర్పంచ్ కర్రె పరమేష్ తో పాటు సుమారు 30మంది కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు గ్రామంలోని లెవన్ స్టార్ యువకులు,యాంగ్ స్టార్ యువకులు సుమారు 100మంది బీర్ల ఐలయ్య చేస్తున్న సేవ కార్యక్రమాలను చూసి పార్టీలకు అతీతంగా మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య - నివారణ సదస్సు



**నల్గొండ– సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ) :** ప్రపంచ ఆత్మహత్య – నివారణ దినంలి సందర్భంగా చర్లపల్లి, నల్లగొండ వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య – నివారణ పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు షేక్. అలీముద్దిన్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో పోరాడి సాధించాలని సూచిస్తూ ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. "ఆత్మహత్యలు వద్దు – ఆత్మవిశ్వాసమే ముద్దు". అని తెలిపినారు. కళాశాల ప్రిన్సిపల్ షేక్ సుల్తానా గారు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి గొప్పదని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ సుల్తానా మాట్లాడతూ ఆత్మహత్యం నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతకు ఆదర్శ ప్రాయమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా, మరియు ఉపాద్యాయురాలు నీలిమ, అమల, పీడీ వరమ్మ ఫౌండేషన్ సభ్యులు రవి, అశోక్, స్రుజన్, ఇక్బాల్, ప్రవీన్, భాస్కర్ , జవిద్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హోమ్ మంత్రి మహమూద్ అలీని సన్మానించిన న్యాయవాదులు



**నల్గొండ– సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ):** హోం మంత్రి మహమూద్ అలీని న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. నల్గొండలో నిర్వహించన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన హోం మంత్రిని న్యాయవాదులు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, న్యాయవాదులు టీ కిరణ్ కుమార్, టి కిషోర్ కుమార్, బి అశోక్ కుమార్, ఎస్డి అఫ్రోజ్, బి ఆర్ ఎస్ నాయకులు హైమత్ కలీం పాల్గొన్నారు.

## ఉప కార్య నిర్వహక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**మనం మోత్కూర్, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** మోత్కూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఉప కార్య నిర్వహక ఇంజనీర్ కార్యాలయాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు అనంతరం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారం శ్రీనివాస్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు యం.డి అబ్బాస్ నూతనంగా ఏర్పాటు చేసిన అజ్మత్ ఇంజనీరింగ్ వర్క్స్ షాప్ ను ప్రారంభించారు %జీ% పంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి సోమయ్య కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘరెడ్డి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొండ సోమల్లు, మండల పార్టీ అధ్యక్షుడు కొన్నబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ యస్ పార్టీలోకి చేరికలు

**–వివిధ పార్టీల నాయకులను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గారి కిషోర్ కుమార్**



**మనం మోత్కూర్ :** బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో మండలంలోని పనకబండ, రాగిబావి గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన గురజాల వీరస్వామి, లోతుకుంట ఎల్లయ్య, లోతుకుంట నాగమ్మ, బట్టు మహేష్, గురజాల ఎలందర్, రాంపాక రాములు, రాజు, నరేష్, గణేష్ వారితో పాటు పలువురు నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొనాతం యాకోబ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తీపి రెడ్డి మేఘరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ ఎంపిటిసి పానుగుల విష్ణుమూర్తి, పనకబండ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, రాగి బావి సర్పంచ్ రాంపాక నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి, 21వ బూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నెబొయిన మచ్చగిరి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్, నల్ల బోగుల సతీష్, లోతుకుంట నాగార్జున, గురజాల నాగేష్, ఓర్సు ఇద్దయా, లోతుకుంట మత్స్యగిరి, వద్దేపల్లి యాదగిరి, బుషి ష్పాక సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలి మద్దెలమ్మ బోనాలు



**వలిగొండ, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** వలిగొండ మండల పట్టణ కేంద్రంలో పద్మశాలి కుల బాంధవులు శ్రీశ్రీ మద్దెలమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ కార్యక్రమంలో వలిగొండ పట్టణ పద్మశాలి ఆడపడుచులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ పద్మశాలి అధ్యక్షుడు ఐటిపాముల రవీంద్ర, పద్మశాలి నాయకులు తవుటం నరహరి, బడుగు సత్యనారాయణ, గంజి నారాయణ, ఐటిపాముల కుమారు, సత్యనారాయణ, ప్రభాకర్, గంజి బాల నరసింహ, జిల్లా నందయ్య, ఎక్కలదేవి మల్లేశం, రాపోలు శ్రీనివాసు, మిరియాల శ్రీనివాస్, రచ్చ సంతోష్ కుమార్, ఎక్కల్దేవి శ్రీనివాస్, వంగరి రమేష్, గంజి వెంకన్న, లెనిన్, మిరియాల భాస్కర్, గంజి ఉపేందర్, రమేష్, బడుగు లింగస్వామి, గంజి దనాంజి, ఐటిపాముల అరవింద్, మిరియాల నాగరాజు, మనోహర్, గణేష్, నరేష్ మరియు పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.